10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

గురువారం | 9 జనవరి 2025 | పేజీలు 8



ఎంపి ఈటెల రాజేందర్‌కి మొక్కను అందజేసి, ఆహ్వానిస్తున్న మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్..

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై...

# పర్యవేక్షణా దిశ కమిటీ సమావేశం

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో కమిటీ చైర్మన్ ఎంపి ఈటెల అధ్యక్షతన సమీక్ష..
- సమావేశానికి కమిటీ సభ్యులు ఎమ్మెల్యేలు మల్లారెడ్డి మర్రిరాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి..
- కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద,శేర్ లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ హాజరయ్యారు..
- కమిటీ మెంబర్ సెక్రెటరీ కలెక్టర్ గౌతమ్ పోట్రు ఈటెల రాజేందర్‌కు మొక్కను అందజేసిన కలెక్టర్ గౌతమ్..
- కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ కేంద్ర, రాష్ట్ర పథకాల అమలు, పురోగతిన సమీక్షించారు..

## కార్యక్రమంలో కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 8:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు పరుస్తూ బలహీనవర్గాల ప్రజలకు చేయూతనందించడంతో పాటు, జిల్లాను అభివృద్ధి దిశగా నడిపించడం, సమస్యలను పరిష్కరించేందుకు, చర్చించడానికి సమావేశం కావాలని, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ దిశ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ తెలిపారు.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ దిశ సమావేశానికి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ దిశ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ హాజరై అధ్యక్షత వహించారు.. ఈ సమావేశానికి కమిటీ సభ్యులు మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పి.వివేకానంద, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధి, మెంబర్ సెక్రటరీ జిల్లా కలెక్టరు గౌతం ఈ సమావేశంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ జిల్లాలోని వివిధ శాఖల ద్వారా కేంద్ర, రాష్ట్ర పథకాల అమలు, వాటి పురోగతిన సమీక్షించారు.. జిల్లాలో సంక్షేమ శాఖల వారీగా నిర్వహిస్తున్న పథకాల ద్వారా ఎంత మందికి లబ్ధిచేకూరుతుందో తెలుసుకుని, అవసరమైన సలహాలను, సూచనలకు అధికారులకు తెలపారు.. అధికారులు చేసే పనుల ద్వారా వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కల్పించాలన్నారు.. పరిష్కారం చూపని సమస్యలపై దృష్టి కేంద్రీకరించి పరిష్కార మార్గానికి చర్యలు చేపట్టాలన్నారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అనే వ్యత్యాసం చూపకుండా ప్రజలకు సత్ఫలితాలు చేకూరేలా చూడాలన్నారు..

-2లో



పర్యవేక్షణ దిశ కమిటీ చైర్మన్ ఎంపి ఈటెల రాజేందర్..

గౌతమ్ పోట్రు.. మేడ్చల్ జిల్లా కలెక్టర్ కమిటీ సభ్యులు సెక్రటరీ..

## మహిళా సాధికారతే.. ప్రభుత్వ లక్ష్యం..

- స్వయం సహాయక సంఘాల ద్వారా.. సోలార్ పవర్ ప్లాంట్‌లతో 1000 మెగావాట్లు ఉత్పత్తి..
- త్వరలో టెండర్లు ఖరారు చేస్తామన్న తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క..
- మంత్రులు సీతక్క కొండా సురేఖతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమీక్ష సమావేశం..

-3 లో



## నాపై ఉన్న కేసు గురించి ఎవరూ ఆందోళన చెందవద్దు

- కేసీఆర్ పార్టీ పెట్టినప్పటి ఇబ్బందులతో పోలిస్తే ఇవి లెక్క కాదన్న కేటీఆర్
- తనపై నమోదైనది ఓ లొట్ట పీసు కేసు అని వ్యాఖ్య
- రైతు భరోసాపై రేవంత్ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు చెప్పాలని పిలుపు

-4 లో



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై.. పర్యవేక్షణా దిశ కమిటీ సమావేశం..






## ప్లాస్టిక్ బహిష్కరణపై అవగాహనా కార్యక్రమాలు..

మేడ్చల్ జిల్లాలో దుండిగల్, కండ్లకోయ, రాయిలపూర్, తుర్కపల్లిలో సంసద్ ఆదర్శ్ గ్రామ్ యోజన కింద అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.. స్వచ్ఛ భారత్ మిషన్ పథకం క్రింద 61 గ్రామాలలో మరుగుదొడ్ల వినియోగంపై ప్రజల్లో అవగాహన, సెప్టిక్ ట్యాంక్‌ల నిర్వహణ, ప్లాస్టిక్ బహిష్కరణ వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.. జాతీయ పట్టణ జీవనోపాధి మిషన్ కింద 'మెప్మా' ద్వారా పట్టణ పేదల పేదరికం తగ్గించేందుకు వీధి వ్యాపారాల పథకంలో భాగంగా 3305 మందికి ఉపాధి కల్పించినట్లు తెలిపారు.. సమగ్ర శిక్షా అభియాన్ పథకం కింద జల్లాలో 505 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలలో 85,998 మంది విద్యార్థులు చదువుతున్నారని వీరికి మధ్యాహ్న భోజనం, యూనిఫాంలు అందిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి వివరించారు.. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం క్రింద జల్లాలో సూక్ష్మ పరిశ్రమలు, సేవా ఉత్పత్తి రంగంలో 86 యూనిట్లు పూర్తి చేశామని.. 14 లక్షల రూణాలు సబ్సిడితో అందించామని జిల్లా పరిశ్రమశాఖ అధికారి ప్రశాంత్ తెలిపారు..

### జీహెచ్ఎంసి అధికారులను ఇందులో భాగస్వాములను చేయాలి: ఈటెల..

తదుపరి నిర్వహించ బోయే పర్యవేక్షణ దిశ కమిటీ సమావేశంలో జీహెచ్ఎంసి అధికారులను కూడా భాగస్వాములను చేయాలని ఛైర్మన్ ఈటెల రాజేందర్ సూచించారు.. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పథకం ద్వారా జీల్లాలో గ్రామణ పేదలకు 18014 జాబ్ కార్డులు అందించి, 19378 మందికి రూ.144.62 లక్షల వేతనాలు అందించామని డిఆర్‌డిఏ పిడి సాంబశవరావు వివరించారు..

## ప్రతి పేదవారికి లబ్దిచేకూరే విధంగా జల్లా యంత్రాంగం కృషి చేయాలి..

జిల్లాలోని వివిధ శాఖల ద్వారా పథకాల పురోగతి వివరాలు తెలిపిన అనంతరం ఛైర్మన్ ఈటెల రాజేందర్, వివిధ శాఖలకు సంబంధించిన, సలహాలు సూచనలు అందజేస్తూ ఏలాంటి సమస్యలు ఉన్నసరే..!జిల్లా కలెక్టర్ ద్వారా తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైన నిధులకు, పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని జల్లా అధకారులకు సూచించారు.. అదే విధంగా ప్రభుత్వ పథకాల ద్వారా ప్రతి పేదవారికి లబ్ది చేకూరేవిధంగా జల్లా యంత్రాంగం ఎల్లవేళలా కృషి చేయాలని..! అందుకు అవసరమైన సహాకారం అందిస్తామని పర్యవేక్షణ దిశ కమిటీ ఛైర్మన్ ఈటెల రాజేందర్ తెలిపారు..ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాల సమస్యలను ఛైర్మన్, కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని.. తగిన సలహాలను సూచనలను వివరించారు.

ప్రజా ప్రతినిధుల సలహాలను, సూచనలను తప్పక పరిగణిస్తూ, సమస్యలను పరిష్కరిస్తామని జిల్లాను అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళతామని జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వనమహొత్సంలో జిల్లా వందశాతం లక్ష్యాలను సాధించామన్నారు.. దీన్ దయాల్ అంత్యోదయయోజన, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద జిల్లాలో 50 మందికి ఎస్‌హెచ్‌జి గ్రూపుల వారికి బ్యాంకు రుణాల ద్వారా "రెడి టూ ఈట్" భాగంలో పచ్చళ్లు, స్నాక్స్ ప్రాసెస్ మిషినరీ యూనిట్లను రూ.3.69 కోట్లు అందజేశామన్నారు.. జాతీయ సామాజక సహాయ పథకం కింద వృద్దాప్య, వితంతు, వికలాంగుల వంట 11 కేటగిరిలకు గాను కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి నెల 14.630 మందికి రూ. 40,35,550 ఫించన్లు అందించడం జరుగుతుందన్నారు..

# తెలంగాణ రెవెన్యూ అధికారుల.. అసోసియేషన్ జిల్లా కమిటీ నియామకం..


## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా పృథ్వి.. అసోసియేట్ అధ్యక్షుడిగా నవీన్ రెడ్డి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 8:**తెలంగాణ రెవిన్యూ అధికారుల అసోసియేషన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీని మంగళవారం రాత్రి నియామకం జరిగింది.. అధ్యక్షుడిగా పృథ్వి అసోసియేట్ అధ్యక్షుడిగా నవీన్ రెడ్డి, సంపత్, ఉపాధ్యక్షులుగా సునీల్, దుర్గాభవాని, శెర్పాల్ నాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సైదిరెడ్డి ఫారుక్ కార్యదర్శులుగా చంద్రకళ, నవీన్, మహేందర్, అభిలాష్. సంయుక్త కార్యదర్శిగా బలరాం వినయ్, రవి, విజయ్ కుమార్, కోశాధికారిగా శ్యామ్ సన్పాల్, నియమితులయ్యారు, కార్యవర్గ సభ్యులుగా మహేందర్, వినయ్, నరసింహ, రతన్ రాజా ఎన్నికయ్యారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిక్షం ప్రకటించారు.. ఈ ఎన్నికల కార్యక్రమానికి తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రాములు, ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, సెక్రెటరీ జనరల్ పూల్‌సింగ్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా కృషి చేస్తూ..!

సంఘం సభ్యుల సమస్యల పరిష్కారించుకోవాలని సూచించారు.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేలా కృషి చేస్తూ ప్రభుత్వంతో సమన్వయంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిజిటిఏ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రాజేష్, సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్, అసోసియేట్ అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...









- ఐదేళ్ళలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయం..
- మహిళా సాధికారతలో భాగంగా మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి..
- సోలార్ పవర్ ప్లాంట్‌ల ఏర్పాటుకై అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములు గుర్తించండి..
- సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే..! అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ వృద్ధిచెంది..
- తద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందన్న డిప్యూటీ సీఎం..
- ఈ దిశగా కలెక్టర్‌లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం లేకపోలేదు..
- ప్రధానమంత్రి కుసుం పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తికి అవకాశం.
- ఒక్కో జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4 వేల ఎకరాలు భూ సేకరణ..

# మహిళా సాధికారతే.. ప్రభుత్వ లక్ష్యం..

- స్వయం సహాయక సంఘాల ద్వారా.. సోలార్ పవర్ ప్లాంట్‌లతో 1000 మెగావాట్లు ఉత్పత్తి..
- త్వరలో టెండర్లు ఖరారు చేస్తామన్న తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క..
- మంత్రులు సీతక్క, కొండా సురేఖతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమీక్ష సమావేశం..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 8:** మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందని..! స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తికి త్వరలో టెండర్లు ఖరారు చేస్తని..! స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్‌ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్‌లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.. రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని, బుధవారం ఉదయం ప్రజా భవన్‌లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళలు ఆర్థికంగా సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు.. అందుకుగాను అందివస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్‌లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు.. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడానికి ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నామని, పెద్ద మొత్తంలో రుణాలు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని డిప్యూటీ సీఎం బట్టి ఆదేశించారు..

**సోలార్ ప్లాంట్‌ల ఏర్పాటుకై.. భూ సేకరణ.. బ్యాంకు రుణాలు..**

మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్‌ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని.. డిప్యూటీ సీఎం జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు.. మహిళా సంఘాలు ప్లాట్‌ల ఏర్పాట్లులో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్‌లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్‌కో ద్వారా టెండర్‌లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తెలిపారు.. ఈ నేపథ్యంలో మహిళా సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్‌లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది.. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్‌లకు వివరించారు..

## గుట్టలతో విస్తరించిన భూములను ఎంచుకోండి..

హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టలతో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయని..! వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటుకు ఆలోచించాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని స్పష్టతను తెలియజేశారు.. ప్రధానమంత్రి కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది.. ఈ దిశగా రైతులను చైతన్య పరచాలని జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు.. "టిజి రెడ్‌కో" పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని.. దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడంమే కాక..! కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం అభిప్రాయం తెలిపారు.. ఈ సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్‌కో సీఎం.డి కృష్ణ భాస్కర్, జిల్లా కలెక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ గౌతమ్ అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

## అటవీ సంపదతో పాటు.. ఆర్థికాభివృద్ధి చెందే పంటలు సాగుచేయాలి.."

ప్రతి నియోజకవర్గంలో చిన్నతరహా, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని.. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని అన్నారు.. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు.. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది.. భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది.. ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలోని భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు..

## కలెక్టర్‌లు ఆ దిశగా పనిచేస్తేనే గిరిజనులకు మేలు జరుగుతోంది..

దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని, కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు.. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ..! స్తంభాలు వేసి విద్యుత్ లైన్‌ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని..! ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు.. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని అన్నారు.. కలెక్టర్‌లు ఆ దిశగా పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం ఉందని తెలిపారు..

## నాపై ఉన్న కేసు గురించి ఎవరూ ఆందోళన చెందవద్దు

**హైదరాబాద్ పెన్ పవర్:**తనపై నమోదైన ఫార్ములా ఈ-రేస్ కేసు గురించి పార్టీ నేతలు, కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తాను ఏ తప్పూ చేయలేదని, ఎవరికీ భయపడేది లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ డైరీని కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2001లో కేసీఆర్ పార్టీ పెట్టినప్పటి ఇబ్బందులతో పోలిస్తే ఇప్పటివి పెద్ద లెక్క కాదన్నారు. మనకు ఏదో ఇబ్బంది ఉన్నది అన్నట్లుగా కొంతమంది మాట్లాడారని, కానీ నిజంగా మనకు ఎలాంటి ఇబ్బందీ లేదన్నారు. తనపై నమోదైనది ఓ లొట్టపీసు కేసు అని వ్యాఖ్యానించారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, ఈ కేసులో వారు చేసేదేమీ లేదన్నారు. కాబట్టి ఇబ్బంది ఉండదన్నారు. కేసులు అసలు సమస్యే కాదన్నారు. ఈ కేసుపై తాను పోరాడతానన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ బిడ్డగా, ఆయన తయారు చేసిన సైనికుడిగా ఎంతో ధైర్యంగా ఉంటానన్నారు. తెలంగాణలో 90 లక్షల మంది మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తున్నట్లు ఢిల్లీ కాంగ్రెస్ నేతలు అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. రైతు భరోసా విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరంగా చెప్పాలన్నారు.

## కులులో ప్యారాగ్లైడింగ్ చేస్తూ హైదరాబాద్ టూరిస్టు మృతి..



**హైదరాబాద్ పెన్ పవర్:** హిమాచల్ ప్రదేశ్ ప్రకృతి సోయగాలను చూడాలని వెళ్లిన హైదరాబాద్ యాత్రికుడు కులు జిల్లాలో మృతి చెందడం వారి కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. టూర్ లో భాగంగా రైసన్ ప్యారాగ్లైడింగ్ సైట్ లో ప్యారాగ్లైడింగ్ చేస్తూ ప్రమాదానికి గురయ్యాడు. రైసన్ ప్రాంతంలో ఒక్కసారిగా బలమైన గాలులు రావడంతో 25 నుంచి 30 అడుగుల ఎత్తునుంచి పడిపోవడంతో తీవ్రంగా గాయపడి చివరికి మృత్యువాత పడ్డాడు.

హైదరాబాద్ కు చెందిన మహేష్ రెడ్డి (31) ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స కోసం భుంటార్ లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అతని కండిషన్ క్రిటికల్ గా ఉండటంతో నెర్చౌక్ లోని మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన మహేష్ రెడ్డిని కాపాడేందుకు ఎంత ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయిందని డాక్టర్లు వెల్లడించారు.

ఘటనకు సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. పోస్ట్ మార్టమ్ నిర్వహించిన తర్వాత అతని కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని కులు జిల్లా ఎస్పీ కార్తికేయన్ గోకుల్ చంద్రన్ తెలిపారు. ఘటనకు సంబంధించి దర్యాప్తు చేస్తున్నామని, ప్యారా గ్లైడింగ్ సమయంలో సేఫ్టీ మెజర్స్ వాడారా లేదా అనే కోణంలో దర్యాపు జరుపుతున్నట్లు వెల్లడించారు.

## గ్రానైట్,మార్కర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ





-ఖమ్మం సీపీ సునీల్ దత్,

**ఖమ్మం, పెన్ పవర్ జనవరి 8:** ఖమ్మం సీపీ సునీల్ దత్, ఖమ్మం ఏసీపీ రమణమూర్తి,రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డిని ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్, మార్కర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.గ్రానైట్,మార్కర్స్ సెక్రెటరీ జానీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం డైరీని అందజేశారు.డైరీ ఆవిష్కరించిన సిపి గ్రానైట్ ట్రేడర్స్,మార్కర్స్ అసోసియేషన్ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో సంఘం ప్రముఖులుగోవింద్ భద్రం,వడ్లకొండ శ్రీనివాస్,నరసింహారావు,ఢిల్లీ ప్రసాద్ సభ్యులు పాల్గొన్నారు

## ఖమ్మం జిల్లాలో ఉద్యోగాల పేరుతో ఘరానా మోసం.. కోటి రూపాయలు వసూలు చేసిన కాంట్రాక్టు ఉద్యోగి

**హైదరాబాద్ పెన్ పవర్:**రుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి కోటి రూపాయల ఘరానా మోసానికి పాల్పడ్డాడు ఓ వ్యక్తి. ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలలోని యువకుల నుంచి ఉద్యోగాల పేరుతో కోటి రూపాయలకు పైగా వసూలు చేసి మోసం చేశాడని బాధితులు పోలిస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఘటన వెలుగులోకి వచ్చింది.




ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం గోవింద్రాలకు చెందిన మంగ్యాజి అనే వ్యక్తి కామేపల్లి మండలంలోని విద్యుత్ సబ్ స్టేషన్ లో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. సింగరేణి కాలరీస్ కంపెనీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయ మాటలు చెప్పి నిరుద్యోగులను బురిడీ కొట్టించాడు. నిరుద్యోగులను ఆదాయ వనరుగా మలుచుకున్నాడు. చివరికి తన బంధువులను కూడా వదలలేదు. కేవలం ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోనే 41 లక్షల రూపాయలు వసూలు చేశాడని బాధితులు ఆరోపించారు.ఖమ్మం జిల్లాలోని కామేపల్లి మండలం గోవింద్రాల, కారేపల్లి మండలంలోని భాగ్యనగర్ తండా, చీమలపాడు, విశ్వనాథపల్లి.. మహబూబాబాద్ జిల్లా బంగ్లా, గూడూరు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ గ్రామాలలో నిరుద్యోగ యువకులకు ఎరవేసాడు. ఒక్కొక్కరి దగ్గర మూడు నుంచి ఐదు లక్షల వరకు ఉద్యోగాల పేరుతో వసూలు చేశాడని, మొత్తం కోటి 10 లక్షల రూపాయల వరకు ఉంటుందని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఏడాదిన్నర గడిచినా తమకు ఉద్యోగాలు రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు బాధితులు. తమను మోసం చేసిన మంగ్యాజి పై చట్టపరమైన చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని పోలీసులను కోరారు.

## ఏప్రిల్ తర్వాత కొత్త నోటిఫికేషన్లు.. అతి త్వరలో గ్రూప్ -1, 2, 3 ఫలితాలు: బుర్రా వెంకటేశం

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) చైర్మన్ బుర్రా వెంకటేశం కీలక వ్యాఖ్యలు చేశారు. టీజీపీఎస్సీ ద్వారా భర్తీ చేసే ఉద్యోగాల నోటిఫికేషన్లు 2025 ఏప్రిల్ తర్వాతనే జారీ చేస్తామని స్పష్టం చేశారు. 2025, మార్చి 31లోపు పెండింగ్ లో ఉన్న నోటిఫికేషన్ల ఫలితాలు ఇచ్చేస్తామని తెలిపారు. ఏ పరీక్ష ఫలితాలు కంప్లీట్ అయితే అవి వెంటనే ఇచ్చేస్తామన్నారు. గతంలో మాదిరిగా రిజల్ట్ విడుదలలో జాప్యం చేయకుండా త్వరగా ఫలితాలు ఇవ్వాలనే ఉద్దేశంతో ఉన్నామని పేర్కొన్నారు. వచ్చే వారం పదిరోజుల తేడాతో గ్రూప్ -1, 2, 3 ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించారు. టీజీపీఎస్సీ సిలబస్ పై కూడా స్టడీ చేస్తున్నామని.. గ్రూప్ -3కి మూడు నాలుగు పేపర్లు అవసరం లేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. యూపీఎస్సీ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఫార్మెట్లో వెళ్లాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. యూపీఎస్సీ ప్రతి ఏటా 5 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తుంది. టీజీపీఎస్సీలో ఉద్యోగాలను బట్టి కొన్ని కంప్యూటర్ బేస్డ్, మరికొన్ని మ్యానువల్ ఎగ్జామ్స్ పెట్టాలని ఆలోచన చేస్తున్నామని వివరించారు. ఇక నుండి క్వశన్ పేపర్ విధానం మారుస్తామని.. ముందుగా క్వశన్ బ్యాంకు తయారు చేసి దాని నుండి క్వశన్ పేపర్లు సిద్ధం చేస్తానమి తెలిపారు. ఒక్కొక్క సబ్జెక్టులో 5 నుండి 10 వేల వరకు బిట్స్ తీసుకొని ప్రిపేర్ చేస్తామన్నారు. మార్చి 31 లోపల వేకెన్సీ లిస్ట్ సర్కార్ నుండి రావాలి. ఏప్రిల్ లో భర్తీపై కసరత్తు చేసి.. మే 1నుండి నోటిఫికేషన్లు విడుదల చేస్తామని క్లారిటీ ఇచ్చారు. వెకెన్సీ లిస్ట్ కోసం ప్రభుత్వానికి లేఖ రాస్తామని చెప్పారు. ఇక నుండి ఇంటర్వ్యూ ఉండే పోస్టులను సంవత్సరంలో.. ఇంటర్వ్యూ లేని వాటిని 6 నుండి 8 నెలల్లో ప్రాసెస్ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. నిరుద్యోగులు టీజీపీఎస్సీపై అపనమ్మకం, అపోహలు వీడాలని.. నిరుద్యోగులకు టీజీపీఎస్సీపై నమ్మకం కలిగేలా పనిచేస్తున్నామన్నారు.

## 17 సంవత్సరాల క్రితమే మర్డర్.. కట్ చేస్తే యూపీలో ప్రత్యక్షం..

# పాల్ విషయంలో అసలేం జరిగింది..?




**హైదరాబాద్ పెన్ పవర్:** 17 సంవత్సరాల క్రితమే హత్యకు గురి అయ్యాడు. అతడిని చంపిన కేసులో నలుగురు వ్యక్తులు జైలుకు కూడా వెళ్లారు. సీన్ కట్ చేస్తే.. సరిగ్గా 17 సంవత్సరాల తర్వాత హత్యకు గురి అయినట్లు పోలీసులు చెప్పిన వ్యక్తి ఉత్తరప్రదేశ్‌లో ప్రత్యక్షం అయ్యాడు. ఈ షాకింగ్ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీలో జనవరి 6వ తేదీన పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సమయంలో ఓ వ్యక్తి అనుమానస్పదంగా కనిపించడంతో అతడిని అదుపులోకి తీసుకున్న విచారించారు. అతడిని బీహార్‌లోని డియోరియాలో నివసిస్తున్న నాథుని పాల్ (50)గా గుర్తించిన పోలీసులు.. గత ఆరు నెలలుగా ఝాన్సీలో ఉంటున్నట్లు స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. నా చిన్నతనంలోనే నా తల్లిదండ్రులు మరణించారు. నా భార్య చాలా కాలం క్రితం నన్ను విడిచిపెట్టింది. నేను బీహార్‌లోని నా ఇంటికి వెళ్లి 16 సంవత్సరాలు అయ్యిందని అతడు విచారణలో పోలీసులకు తెలియజేశాడు. దీంతో నాథుని పాల్ గురించి ఝాన్సీ పోలీసులు ఎంక్వైరీ చేయగా.. షాకింగ్ విషయాలు వెలుగు చూశాయి.

2009లోనే నాథుని పాల్ హత్యకు గురి అయ్యాడని.. ఆస్తి కోసం అతడిని బంధువులే హత్య చేసినట్లు బీహార్ లో కేసు నమోదైనట్లు ఝాన్సీ పోలీసులు గుర్తించారు. అంతేకాకుండా.. నాథుని పాల్ హత్య చేశాడన్న ఆరోపణలపై అతడి బంధువులు నలుగురు జైలుకు వెళ్లి.. ప్రస్తుతం బెయిల్ పై బయట ఉన్నారని పోలీసులు తెలుసుకున్నారు. నాథుని పాల్ విషయం అతడి కుటుంబ సభ్యులకు తెలియజేశారు పోలీసులు. 17 సంవత్సరాల క్రితమే హత్యకు గురి అయ్యాడన్న నాథుని పాల్ బతికున్నాడని తెలియగానే వారు షాకుకు గురి అయ్యారు. నాథుని పాల్ ను హత్య చేసిన కేసులో జైలుకెళ్లిన ఆయన మామ సతేంద్ర పాల్ ఈ విషయం తెలుసుకుని కన్నీళ్లు పెట్టుకున్నాడు. చివరకు ఈ హత్య కేసులో తాము నిర్దోషులమని తేలిందని ఎమోషనల్ అయ్యారు. నాథుని పాల్‌ను బీహార్ పోలీసులకు అప్పగించారు ఝాన్సీ పోలీసులు.

అసలు నాథుని పాల్ విషయంలో ఏం జరిగింది..? అతడు 17 సంవత్సరాలు కనిపించకుండా ఎక్కడికి పోయాడు..? ఝాన్సీలో ఎలా ప్రత్యక్షం అయ్యాడన్న దానిపై బీహార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు పాల్ కేసులో పోలీసులు నిర్లక్ష్యంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బతికున్న ఓ వ్యక్తి కేసులో నలుగురిని జైలుకు పంపారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తప్పుడు సాక్ష్యాలతో నలుగురిని జైలుకు పంపిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆ బీజేపీ ఎంపీ కాంగ్రెస్‌కు బాండ్లు ఇవ్వడం వెనుక క్విడ్ ప్రో కో: బాల్క సుమన్




- కాంగ్రెస్‌కు సీఎం రమేశ్ రూ.30 కోట్ల ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చారన్న బీఆర్ఎస్ నేత
- కాంగ్రెస్‌కు బీజేపీ ఎంపీ బాండ్లు ఇవ్వడం కూడా క్విడ్ ప్రో కోనే అవుతుందని వ్యాఖ్య
- మోదీ, రేవంత్ రెడ్డి మధ్య బంధం ఉందంటూ విమర్శ

**హైదరాబాద్ పెన్ పవర్:**ఫార్ములా ఈ-రేస్ కేసులో క్విడ్ ప్రో కో ఉందంటే... కాంగ్రెస్ పార్టీకి బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ రూ.30 కోట్ల ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చారని, అప్పుడు అదీ క్విడ్ ప్రో కోనే అవుతుందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. ఫార్ములా ఈ-రేస్ సంస్థ గ్రీన్‌కో... బీఆర్ఎస్‌కు ఎలక్టోరల్ బాండ్స్ ఇవ్వడంపై కాంగ్రెస్ నేతలు ఆరోపణలు గుప్పించారు. ఇందులో క్విడ్ ప్రో కో ఉందన్నారు. ఈ నేపథ్యంలో బాల్క సుమన్ ఎక్స్ వేదికగా స్పందించారు.

బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ ఇచ్చిన ఎలక్టోరల్ బాండ్లు క్విడ్ ప్రో కోనే అవుతుందని... అయినా లోగుట్టు పేరుమాళ్లకు ఎరుక అని పేర్కొన్నారు. సీఎం రమేశ్ బాండ్ల విరాళంలో తప్పేముందని అంటారా? తప్పేమీ లేదు... కానీ ఓ లాజిక్ ఉంది... రేవంత్ సీఎం అయ్యేందుకు ఎంపీ రమేశ్ ద్వారా బడే భాయ్ నరేంద్ర మోదీ చేసిన సాయం కావొచ్చని అనుమానం వ్యక్తం చేశారు.

రేవంత్ రెడ్డికి సాయం చేస్తే మోదీకి ఏమొస్తుందంటే... అదే లోగుట్టు... రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ప్రధాని మోదీకి కొమ్ముకాయడం వెనుక అసలు గుట్టు! అని వ్యాఖ్యానించారు. వీరి మధ్య బంధం అప్పుడే పూర్తి కాలేదని, ఈ బంధం వెనుక మరో భరోసా ఉందని పేర్కొన్నారు. మోదీ ఆత్మీయ మిత్రుడు అదానీకి రేవంత్ రెడ్డి దోచి పెడుతున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అదానీకి రెడ్ కార్పెట్ పరుస్తూ బడే భాయ్‌కి భజన చేస్తున్నాడన్నారు.

## ఫార్ములా ఈ కేసు: అరవింద్ కుమార్ ఆదేశాలతోనే రూ.54 కోట్లు బదిలీ




**హైదరాబాద్ పెన్ పవర్:**ఫార్ములా ఈ రేస్ కేసుకు సంబంధించి బుధవారం (08 జనవరి) BLNరెడ్డిని సుమారు 6 గంటల పాటు ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) విచారించింది. అనుమతులు లేకుండా 54 కోట్ల రూపాయలు FEO కి ఎలా బదిలీ చేశారని ఈడీ బృందం ప్రశ్నించింది. అరవింద్ కుమార్ ఆదేశాలతోనే FEOకి డబ్బులు బదిలీ చేశామని BLNరెడ్డి ఈడీ కి చెప్పారు. తమకున్న పరిధిలోనే డబ్బులను బదిలీ చేశామని పేర్కొన్నారు. పై అధికారి అనుమతి తీసుకొని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ద్వారా డబ్బులు బదిలీ చేసినట్లు తెలిపారు. మొత్తం చెల్లింపులలో 46 కోట్ల రూపాయలను విదేశీ మారక ద్రవ్యం రూపంలో చెల్లింపులు జరిపినట్లు BLNరెడ్డి ఈడీ బృందానికి తెలిపారు. రెండవ దఫా రేసింగ్ కు ఆటంకం లేకుండా ఉండేందుకే ముందస్తుగా చెల్లింపుల జరిపినట్లు చెప్పారు. రెండవ దఫా రేసింగ్ అడ్వాన్స్ చెల్లించకపోతే రద్దయ్యే అవకాశం ఉండేదని, రేసింగ్ సక్రమంగా నిర్వహించాలని ఉద్దేశంతో డబ్బులు చెల్లించామని తెలిపారు. మొదటి ఫేజ్ రేసింగ్ నిర్వహించిన ఏఎస్ నెక్స్ట్ కంపెనీ పార్ట్ నర్షిప్ నుంచి తప్పుకున్నదని, పార్టర్షిపు లేకపోవడంతో హెచ్ఎండిఏ నేరుగా రంగంలోకి దిగి డబ్బులు చెల్లించినట్లు BLN రెడ్డి ఈడీకి వివరించారు.

గురువారం (9 జనవరి 2025) ఫార్ములా ఈ కేసులో ఏ2 గా ఉన్న అరవింద్ కుమార్ విచారణ జరనుండటంతో BLN రెడ్డి వాంగ్మూలం కీలకంగా మారింది. BLN రెడ్డి చెప్పిన విషయాల ఆధారంగా అరవింద్ కుమార్ ను విచారించనుంది ఈడీ.

# కేటీఆర్ పై ఏసీబీకి మరో ఫిర్యాదు



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఏసీబీకి మరో ఫిర్యాదు అందింది. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) టెండర్లలో అవకతవకలు జరిగాయని, ఇందులో మాజీ మంత్రి కేటీఆర్ ప్రమేయం ఉందని బీసీ రాజకీయ జేఏసీ అధ్యక్షుడు యుగంధర్ ఆరోపించారు. ఈమేరకు ఏసీబీకి మాజీ మంత్రి కేటీఆర్ పై ఫిర్యాదు చేశారు. ఓఆర్ఆర్ టెండర్ ప్రక్రియపై విచారణ జరిపి కేటీఆర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.

కాగా, ఫార్ములా ఈ రేసు వ్యవహారంపై కేటీఆర్ పై ఇప్పటికే ఓ కేసు నమోదైంది. ఈ కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ పెట్టుకున్న క్వాష్ పిటిషన్ ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ నేపథ్యంలోనే కేటీఆర్ ను ఏసీబీ గురువారం విచారించనుంది.

## ములుగు లో బిజెపి నాయకుల ఆందోళన

**ములుగు పెన్ పవర్:** బిజెపి రాష్ట్ర కార్యాలయం పై జరిగిన దాడిని నిరసిస్తూ ములుగు లో బిజెపి నాయకులు ఆందోళనకు దిగారు. సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ములుగు టౌన్ లో ర్యాలీ నిర్వహించారు. ములుగు ఏరియా ఆస్పత్రి ముందు సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. అక్కడే ఉన్న కాంగ్రెస్ నాయకుల ఫ్లెక్సీలను చింపేసారు. ఈ నేపథ్యంలో పోలీసులు, బిజెపి నాయకులు మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు భారీగా మోహరించారు. మంత్రి సీతక్క క్యాంప్ కార్యాలయము ముట్టడించేందుకు బిజెపి నాయకులు ప్రయత్నించారు.

## కోర్టులపై నమ్మకం వుంది

**కరీంనగర్:పెన్ పవర్::** మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాట్ కామెంట్స్ చేశారు. బిఆర్ఎస్ ను బొంద పెట్టాలనే కాంగ్రెస్, బిజెపి రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. అధికారం ఉందని ఎన్ని కేసులు అయినా పెట్టొచ్చన్నారు.న్యాయస్థానంపై నమ్మకం ఉందని, కేటీఆర్ కడిగిన ముత్యాల బయటకు వస్తారని స్పష్టం చేశారు.

కరీంనగర్ లో మేయర్ సునీల్ రావు తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గంగుల కమలాకర్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ వేధింపులు చిన్నప్పటి నుంచి చూస్తున్నామని చెప్పారు. తెలంగాణ గడ్డపై పుట్టిన ఏ వ్యక్తి కేసులకు భయపడరు.. పారిపోరని తెలిపారు. టిఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం...ఆరోజు భయపడి పారిపోతే తెలంగాణ వచ్చేదా? అని ప్రశ్నించారు.

బిఆర్ఎస్ రక్తంలో భయం లేదని, తెలంగాణ కోసం ఎలా పోరాడామో.. ప్రజల రక్షణ, తెలంగాణ అభివృద్ధి కోసం అలానే పోరాడుతామన్నారు. కరీంనగర్లో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి 10 ఎకరాల భూమి కేటాయించామని, టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడిని కలిస్తే సానుకూలంగా స్పందించారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పనులు వెంటనే ప్రారంభించాలని కమలాకర్ కోరారు.

## మైనంపల్లికి తప్పిన ప్రమాదం

**మెదక్ పెన్ పవర్:** మనోహరబాద్ లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకి ప్రమాదం తప్పింది. అయన ముందస్తు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. కార్యకర్తలు టపాసులు పేలుస్తుండగా వేదిక కింద ఉన్న కార్పేట్ కి మంటలు అంటుకున్నాయి. కార్యకర్తలు వెంటనే గమనించి మంటలు ఆర్పివేసారు.

## ఇబ్రహీంపట్నంలో హైడ్రా కమిషనర్ పర్యటన



**రంగారెడ్డి: పెన్ పవర్::** రంగారెడ్డి జిల్లా తుర్కా యంజాల్ మసాబ్ చెరువు,జీలావర్ ఖాన్ చెరువులను హైడ్రా కమిషనర్ రంగానాధ్ పరిశీలించారు.

చెరువుల ఆక్రమణలపై స్పెషల్ ఫోకస్ పెట్టిన హైడ్రా కమిషనర్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణాలను అయన పరిశీలించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని తుర్కా యంజాల్,జీలావర్ ఖాన్ చెరువులను పరిశీలించారు రంగనాధ్. స్థానిక ప్రజలు ఇచ్చిన పిర్యాదుల మేరకు పరిశీంచడం జరిగిందన్నారు. బుధవారం నాడు డు స్థానిక అధికారులతో కలిసి మసాబ్ చెరువు లింక్ తో ఉన్న నాలాలను, బఫర్ జోన్ లను పరిశీలిండం జరిగింది అన్నారు. × సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని చెరువుల యొక్క ఎఫ్ టి ఎల్,బఫర్ జోన్లను పరిశీలిస్తామని రంగానాథ్ అన్నారు. × నిష్ణాతులైన ఇంజనీర్ల ద్వారా ఆక్రమణలను అధ్యయనం చేస్తామన్నారు. రెండు,మూడు నెలలో ఆక్రమణలు నిజమని తెలితే చర్యలు తీసుకుంటామన్నారు. హైడ్రాకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయని వెల్లడించారు.

# సాగు చేసే రైతులకే భరోసా




**నిజామాబాద్, జనవరి 8,పెన్ పవర్:: )** తెలంగాణ ప్రభుత్వం రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు రైతు భరోసా పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద ప్రతి ఎకరానికి రూ.12 వేలు ఆర్థిక సాయం చేస్తామని వెల్లడించింది. రైతు భరోసా ఇన్ని ఎకరాలకు మాత్రమే అనే పరిమితి లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ పథకం అమలుకు ప్రభుత్వం భారీ కసరత్తు చేసింది. రైతులు, రైతు సంఘాలతో సమావేశాలు నిర్వహించి...వారి అభిప్రాయాలు సేకరించారు. చివరకు ఎలాంటి పరిమితి లేకుండా సాగు చేస్తు?న్న ప్రతి ఎకరానికి రైతు భరోసా ఇస్తామని ప్రభుత్వం నిర్ణయించింది.వ్యవసాయం చేస్తున్న, సాగు చేసేందుకు అనుకూలంగా ఉన్న భూములకు మాత్రమే రైతు భరోసా కింద రూ.12 వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రాళ్లు, గుట్టలు, పరిశ్రమలకు ఇచ్చిన భూములు, రోడ్లు, వెంచర్ల వేసిన భూములకు రైతు భరోసా ఇవ్వమని స్పష్టం చేసింది. ఇలాంటి భూములున్న వారికి రైతు భరోసా దక్కదు. ఆదాయపు పన్ను చెల్లిస్తున్న వారికి పొలాలు ఉంటే వారికి కూడా రైతు భరోసా వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ పథకంపై పూర్తి విధి విధానాలు విడుదలైతే గానీ మరిన్ని విషయాలపై స్పష్టత రాదు.కేంద్ర ప్రభుత్వం రైతులకు పీఎం కిసాన్ కింద ఏడాదికి మూడు విడతల్లో రూ.6 వేలు అందిస్తుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు కింద ఏటా రూ.10 వేలు జమ చేసేంది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను రూ.15 వేలకు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా పెట్టుబడి సాయంగా రూ.12 వేలు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రైతు భరోసా నిధులను రెండు విడతలుగా జమ చేయనుంది. మొదటి విడతను 2025 జనవరి 26న గణతంత్ర దినోత్సవం నుంచి రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. అంటే తొలి విడతలో ఎకరానికి రూ.6,000 చొప్పున జమచేస్తారు. నిధులు విడుదలైన నాటి నుంచి పదిరోజుల్లో రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ అయ్యే అవకాశం ఉంది."రైతు భరోసాపై వేలాది మంది రైతుల అభిప్రాయాలను సేకరించాం. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రైతులకు ఎకరానికి రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయించాం. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తాం. కేసీఆర్ 200 ఎకరాలు సాగు చేస్తే 200 ఎకరాలకు పెట్టుబడి సాయం అందిస్తాం" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి వ్యాఖ్యల నేపథ్యంలో రైతు భరోసా ఇన్ని ఎకరాలకు పరిమితి లేదని స్పష్టం అవుతుంది.

రైతు భరోసా పథకం అమలు కోసం ప్రభుత్వం రూ.7,800 కోట్ల దాకా కేటాయించాల్సి ఉంటుంది. భూమి లేని వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు అందించనున్నారు. ఈ పథకానికి రూ.12,000 కోట్లు అవసరం అవుతాయని అంచనా. ఈ రెండు పథకాలకు దాదాపు రూ.20 వేల కోట్లు జనవరి 25 లోపు ప్రభుత్వం సమకూర్చుకోవాల్సి ఉంటుంది.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 1.53 కోటి ఎకరాలకు రైతు బంధు కింద నగదు జమ చేసేది. రైతు బంధు స్కీమ్ లో 69 లక్షల మంది సాయం పొందారు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం ఎన్ని ఎకరాలకు పెట్టుబడి సాయం చేయాలని అంచనా వేయగా...దాదాపు 1 కోటి 30 లక్షల ఎకరాలకు లెక్కతేలిందని అంచనా. దీంతో మొత్తం 62 లక్షల మంది రైతులకు జనవరి 26 నుంచి ఖాతాల్లో నగదు జమ కానుంది.

# ఆకలి సంగతి ఏంటీ...



**మెదక్, జనవరి 8, పెన్ పవర్::** వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థులు అర్థాకలి మధ్య చదువును కొనసా మెదక్ జిల్లా వ్యాప్తంగా 225 ఉన్నత పాఠశాలల్లో 10,389 మంది విద్యార్థులు ఈ ఏడాది పదోతరగతి పరీక్షలు రాయనున్నారు. ప్రతీరోజు ఉదయం 8:15 గంటలకు ప్రత్యేక తరగతులు ప్రారంభమై సాయంత్రం 5:30 వరకు కొనసాగుతున్నాయి.ఉదయం 8 గంటల వరకే పాఠశా విద్యార్థులు చేరుకుంటున్నారు. గ్రామా నుంచి వేలాది మం విద్యార్థులు ఆయా పాఠశాలలకు పదవ తరగతి చదివేందుకు వస్తున్నారు. ఉదయం త్వరగా వెళ్లాల్సి ఉండటతో ఇంటి వద్ద ఏమీ తినకుండానే పాఠశా వస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు.పాఠశాలలో మధ్యా 12.30 గంటల వరకే మధ్యాహ్న భోజనం పూర్తి చేసుకుంటున్నారు. తిరిగి తరగతులకు హాజరుకావడం, సాయం 5.30 గంటల వరకు చదువులు కొనసాగించడంతో నీరసించిపోతున్నారు. ఉదయం, సాయంత్రం ఫలహారం లేకపోవడంతో చదువుపై శ్రద్ధ కనబర్చడం లేదని వాపోతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రత్యేక తరగతులకు గాను ఫలహారాన్ని అందించేవారు. అయితే ఏడాది నుంచి విద్యార్థులు ఫలహారానికి నోచుకోవడం లేదు. మరో 53 రోజుల్లో పదవ తరగతి పరీక్షలు సమీపిస్తుండగా ఏకాగ్రత లోపించి అనుకున్న ఫలితాలను సాధించలేకపోతారనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మాదిరిగానే ప్రభుత్వం జిల్లా కలెక్టర్ నేతృత్వంలో నిధులు మంజూరు చేయించి విద్యార్థులకు ఫలహారం అందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.పదవ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ఫలహారం అందించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. గతంలో జిల్లా కలెక్టరే తన నిధుల నుంచి ఒక్కో విద్యార్థికి రూ.5 చొప్పున కేటాయించేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు. తాజా సమాచారం ప్రకారం కలెక్టర్ వద్ద ఎలాంటి నిధులు లేవని, ప్రభుత్వ కార్యక్రమాల విషయంలో ఖర్చుయినట్లు సమాచారం. జిల్లాలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఉదయం, సాయంత్రం ఫలహారం అందించేందుకు గాను ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకువచ్చి విద్యార్థుల ఆకలిని తీర్చాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్, ఉపాధ్యాయులు కోరుతున్నారు.పదవ తరగతి ప్రత్యేక తరగతుల కోసం ప్రతిరోజు ఉద 4 కిలో మీటర్లు నడుచుకుంటూ పాఠశాలకు వస్తున్నా. ఉదయం తొందరగా రావాల్సి ఉండటంతో ఇంట్లో తినకుండానే రావడంతో ఆకలితో చదువుకు ఆటంకం కలుగుతోంది. సాయంత్రం వరకు ఆకలిని తట్టు చదవాల్సి వస్తుంది. ఉదయం, సాయంత్రం ఫలహారం అందిస్తే బాగుంటుంది.ఉదయం నుంచి సాయం వరకు ప్రత్యేక తరగతులు ఉండటం వలన అల గురవుతున్నాం. సా 4 గంటలకు అల్పాహారం ఉంటే బాగుంటుంది. చాలామంది గ్రామా నుంచి కాలినడకన వస్తున్నారు. మా అవస్థను అర్థం చేసుకొని దాతలు, అధికారులు అల్పాహారం అందించేలా చర్య తీసుకోవాలి.

# నల్గొండ జిల్లాలో సోలార్ పవర్ ప్లాంట్ కోసం 270 ఏకరాలు గుర్తింపు

**నల్గొండ:పెన్ పవర్::** నల్గొండ జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు 270 ఎకరాల స్థలాన్ని గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కు తెలిపారు.రాష్ట్రంలో మహిళలందరినీ మహాలక్ష్ములుగా తీర్చిదిద్దేందుకు, వారికి ఆర్థిక సాధికారతను కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాల ద్వారా ప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిందే .ఇందులో భాగంగా రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళా సంఘాలకు సుమారు 1000 మెగావాట్ల సోలార్ పవర్ విద్యుత్ ఉత్పత్తిని చేపట్టి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం గత నవంబర్లో ఇంధన, గ్రామీణాభివృద్ధి శాఖలు ఎంఓయు సైతం చేసుకున్నాయి. ఇందులో భాగంగా ఒక్కో మెగావాట్ కు 4 ఎకరాల చొప్పున ప్రతి జిల్లాలో కనీసం 100 నుండి 150 ఎకరాలకు తగ్గకుండా ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను ఇదివరకే ఆదేశించింది.

ఈ విషయమై బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ,రాష్ట్ర సీనియర్ అధికారులతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అటవీ, ట్రాన్స్కో, తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాల వారీగా గుర్తించిన భూముల వివరాలు, తీసుకున్న చర్యలపై ఉప ముఖ్యమంత్రి కోరిన సందర్భంలో నల్గొండ జిల్లా



వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ జిల్లా వ్యాప్తంగా 11 సైట్లలో 270 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించడం జరిగిందని, ఇదివరకే రెవెన్యూ, ఫారెస్ట్ ఇతర అధికారుల ఉమ్మడి తనిఖీ సైతం పూర్తి చేసినట్లు తెలిపారు. మరోసారి ఆదివారంలోగా తనిఖీ నిర్వహించి ఆ భూములలో సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు ఉన్న అవకాశాలపై నివేదికను సమర్పిస్తామని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి లోపు గుర్తించిన భూముల ఉమ్మడి తనిఖీ, మ్యాచింగ్, బ్యాచింగ్ సైతాన్ని పూర్తి చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు .

అంతకుముందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలకు ఆర్థిక సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం వివిధ రకాల కార్యక్రమాలను చురుకుగా అమలు చేస్తున్నదని, ఇందులో భాగంగా 1000 మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తిని చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనివల్ల మహిళలకు ఆర్థికపరమైన సాధికారత లభిస్తుందన్నారు. ఇందుకుగాను అన్ని జిల్లాలలో జిల్లా కలెక్టర్లు తక్షణమే సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు భూమి గుర్తింపుతో పాటు ,ఆర్థికపరమైన చేయూతకు బ్యాంకు అధికారులతో ప్రత్యక్షంగా మాట్లాడాలని, గుర్తించిన భూములలో ఉమ్మడి తనిఖీలు నిర్వహించి ఆ భూములలో పవర్ ప్లాంట్ ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగువేల ఎకరాలకు గాను ఇప్పటివరకు సుమారు 890 ఎకరాలు గుర్తించడం జరిగిందని, తక్షణమే తక్కిన భూములు గుర్తించాలని, ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలను త్వరితగతిన అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని అన్నారు. అటవీ భూములలో విద్యుదీకరణ కష్టం కాబట్టి సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే గిరిజనులు పండించుకునేందుకు వీలు కలుగుతుందని అన్నారు. అటవీ గిరిజన సంక్షేమ గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా అటవీ భూముల్లో భూమి అభివృద్ధి, గిరిజనులకు ఆదాయం వచ్చే కార్యక్రమాలను చేపట్టాలని, వీటిని ప్రాధాన్యత క్రమంలో తీసుకొని త్వరితగతన పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. అలాగే మహిళా సంఘాల ద్వారా సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు అన్ని జిల్లాల్లో 5 ఎకరాల లోపు స్థలాన్ని గుర్తించాలని ఆయన ఆదేశించారు.

రాష్ట్రస్థాయి నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య ,సీఎం కార్యదర్శి, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్ హాజరుకాగా, జిల్లా నుండి జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, ట్రాన్స్కో ఎస్ ఈ వెంకటేశ్వర్లు, రెడ్ కో జిల్లా మేనేజర్ ఎం. పాండురంగారావు తదితరులు హాజరయ్యారు.

# నల్గొండ వర్శిటీలో గొడ్డు కారంతో లంచ్

## విద్యార్థునుల ఆందోళనలతో మార్పు...

**నల్గొండ, జనవరి 8, పెన్ పవర్::** పిల్లల చదవుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. విద్యా హక్కు చట్టం ప్రకారం.. అందరూ చదువుకోవాలన్న ఉద్దేశంతో నిర్బంధ విద్య అమలు చేస్తున్నారు. పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, కళాశాల విద్యార్థులకు కూడా కొన్ని రాష్ట్రాల్లో మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నాయి. ఇక




పేదలు కూడా ఉన్నత చదవులు చదువుకోవాలని ఫీజు రీయింబర్స్ మెంట్ ఇస్తున్నాయి. ఇక యూనివర్సిటీల్లో చదువుకునే పిల్లలకే కేంద్రం యూజీసీ ద్వారా నిధులు అందిస్తోంది. భోజనంతోపాటు, చదువులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ వాటాగా సదుపాయాలు కల్పిస్తున్నాయి. ఇలాంటి నేపథ్యంలో తెలంగాణలోని ఓ యూనివర్సిటీలో విద్యార్థులను ఖైదీలకన్నా అధ్వానంగా చూస్తున్నారు. గొడ్డుకారంతో భోజనం పెడుతున్నారు. విద్యార్థులు ఈ దృశ్యాలను ఫొటోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు.నల్గొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థులను ఖైదీల్లా చూస్తోంది. హాస్టళ్లలో ఉండే ఆడ పిల్లలకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం గొడ్డుకారంతో పెడుతున్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు పలుమార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. అయినా యాజమాన్యం స్పందించడం లేదు. ఖైదీలకు కూడా ఇలా గొడ్డుకారంతో భోజనం పెట్టరని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కారంతో భోజనం చేయలేక పస్తులు ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కృష్ణవేణి హాస్టల్‌లోని విద్యార్థినులు భోజనం నిర్వాహకులతో గొడవకు దిగారు.రోజూ కారంతో టిఫిన్, భోజనం పెట్టడంపై యాజమాన్యం స్పందించకపోవడంతో విద్యార్థినులు నిర్వాహకులను నిలదీశారు. ఇలాంటి అన్నం ఎలా తినాలని ప్రశ్నించారు. మీ పిల్లలకు ఇలాగే పెడతారా అని నిలదీశారు. ప్రభుత్వాలు తమ కోసం కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నా తమకు ఎందుకు ఇలాంటి భోజనం పెడుతున్నారని ప్రశ్నించారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడంతో వీడియోలు, ఫొటోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు.మహాత్మాగాంధీ యాజమాన్యం తీరుపై నెటిజన్లు మండిపడుతున్నారు. విద్యార్థినులను పిల్లల్లా చూసుకోవాల్సిన యాజమాన్యం ఇలా గొడ్డుకారంతో భోజనం పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరుతున్నారు. నిర్వాహకులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# గేమ్ ఛేంజర్ షో లేనట్టేనా

**హైదరాబాద్, జనవరి 8, పెన్ పవర్::** గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటించిన లేటెస్ట్ చిత్రం 'గేమ్ చేంజర్' మరో రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సంగతి తెలిసిందే. విడుదలకు ఇంత తక్కువ సమయం ఉన్నప్పటికీ అడ్వాన్స్ బుకింగ్స్ పూర్తి స్థాయిలో ప్రారంభం అవ్వకపోవడంతో అభిమానులు ఇంకెప్పుడు బుకింగ్స్ ప్రారంభిస్తారు అంటూ సోషల్ మీడియా లో మేకర్స్ ని ట్యాగ్ చేస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో ఇప్పటికే ఈ చిత్రానికి టికెట్ రేట్స్ పెంచారు, బెనిఫిట్ షోస్ కి కూడా అనుమతిని ఇచ్చారు. కానీ తెలంగాణ లో మాత్రం ఇంకా అనుమతి రాలేదు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం అక్కడి ప్రభుత్వం కూడా టికెట్ రేట్స్ పెంచుకోవడానికి అనుమతిని ఇచ్చింది. టికెట్ రేట్స్ తో పాటుగా బెనిఫిట్ షోస్ కూడా ఉంటాయట. కానీ కొన్ని కఠినమైన ఆంక్షలు విధించినట్టు ఇండస్ట్రీ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. ఆ ఆంక్షలు ఏమిటో ఒకసారి చూద్దాము.ఎట్టిపరిస్థితిలోనూ ఇక మీదట తెలంగాణ లో విడుదలయ్యే పెద్ద హీరోల సినిమాలకు బ్యానర్స్ కట్టేందుకు అనుమతి లేదట. అదే విధంగా థియేటర్లు వద్ద డీజే ని ఏర్పాటు చేసి, అభిమానులు సంబరాలు చేసుకోవడానికి కూడా ఒప్పుకోరట. జనాలు ఒకే చోట గుమ్మిగూడే విధంగా ఉండరాదని నిర్మాత దిల్ రాజుకి సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. దీని గురించి మరికాస్త వివరాలు బయటపడే అవకాశాలు ఉన్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన జీవో ని విడుదల చేస్తారట. కేవలం 'గేమ్ చేంజర్' చిత్రానికే కాదు, 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకి కూడా టికెట్ రేట్స్ పెంచుతారట. మరోపక్క 'డాకు మహారాజ్' మూవీ నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ 'తమ సినిమాకి టికెట్ రేట్స్ అవసరం లేదు. ఉన్న రేట్స్ సరిపోతాయి' అని అన్నాడట. చూడాలి మరి ఏమి జరగబోతుంది అనేది. 'గేమ్ చేంజర్' చిత్రం తెలుగు రాష్ట్రాల్లో బ్రేక్ ఈవెన్ పొందాలంటే కచ్చితంగా 150 కోట్ల రూపాయలకు పైగా షేర్ వసూళ్లు రావాలి.

ప్రస్తుతం ఈ సినిమాకి ఉన్న క్రేజ్ ని చూస్తుంటే అవలీల గా వస్తుందని అంటున్నారు ట్రేడ్ పండితులు. ఓవర్సీస్ లో ఈ చిత్రానికి మొదటి రోజు 3.5 మిలియన్ డాలర్ల గ్రాస్ వసూళ్లు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. అందులో కేవలం నార్త్ అమెరికా నుండే ఈ చిత్రానికి 1.5 మిలియన్ డాలర్లకు పైగా గ్రాస్ వచ్చే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు ట్రేడ్ పండితులు. ఎన్టీఆర్ నటించిన 'దేవర' చిత్రానికి విడుదలకు ముందే అడ్వాన్స్ బుకింగ్స్ వంద కోట్ల రూపాయలకు జరిగింది. 'పుష్ప 2 ' కి అయితే వరల్డ్ వైడ్ గా 200 కోట్ల రూపాయిల వరకు అడ్వాన్స్ బుకింగ్స్ జరిగింది. మరి 'గేమ్ చేంజర్' చిత్రానికి ఏమేరకు అడ్వాన్స్ బుకింగ్స్ జరగబోతుంది అనేది ఇంకా తెలియాల్సి ఉంది. ప్రస్తుతానికి అయితే లిమిటెడ్ షోస్ ద్వారా ఈ సినిమాకి వరల్డ్ వైడ్ గా 15 కోట్ల రూపాయిల అడ్వాన్స్ బుకింగ్స్ జరిగినట్టు తెలుస్తుంది.

## చెట్టుకు ఢీకొట్టిన లారీ..క్లీనర్ మృతి..డ్రైవర్ కు తీవ్ర గాయాలు

**కరీంనగర్ పెన్ పవర్::** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక లారీ చెట్టు మధ్యలో డ్రైవర్ క్లీనర్ ఇరుక్కొని దాదాపు మూడు గంటలు నరకయాతన అనుభవించారు. మండలం మాందాడిపల్లి గ్రామ సమీపం లో బుధవారం తెల్లవారుఝామున ప్రమాదం జరిగింది. మూడు గంటల పాటు పోలీసులు, ఫైర్ సిబ్బంది, గ్రామస్తులు కష్టపడి ఇద్దరినీ బయటికి తీసారు. ఘటనలో కి క్లీనర్ మృతి చెందగా డ్రైవర్ పరిస్థితి విషమం గా ఉండడం తో స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు.కృష్ణ జిల్లా నుండి గుజరాత్ కు లారీ వెళుతుంది. డ్రైవర్ విజయవాడ కు చెందిన షేక్ బాబా గా గుర్తించగా క్లీనర్ వివరాలు తెలియాల్సి ఉంది.

## చిన్న కాళేలేశ్వరం కెనాల్ పనులను అడ్డుకున్న రైతులు

**జయశంకర్ భూపాలపల్లి పెన్ పవర్::** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం ఎలికేశ్వరం లో నిర్వహిస్తున్న చిన్న కాళేశ్వరం గ్రావిటీ కెనాల్ పనులను రైతులు నాలుగో రోజు అడ్డుకున్నారుదీంతో పోలీసులకు రైతులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. జెసిబి ద్వారా కెనాల్ తోడే క్రమంలో జెసిబి ముందు పడుకొని నిరసన తెలిపారు. రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు పోలీసుల పహారా పెట్టి పనులను నిర్వహిస్తున్నారు. పోలీసులు పొలాల్లో భారీగా మోహరించారు. ఎలికేశ్వరం గ్రామంలో భారీగా పోలీసులు మోహరించడంతో రైతులకు, పోలీసులకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది....

అధికారులు మాత్రం గతంలోనే సర్వే నిర్వహించి నష్టపరిహారం చెల్లించామని చెబుతున్నారు. రైతులు మాత్రం గత సర్వే ఇప్పటి సర్వేకు చాలా తేడా ఉందని అంటున్నారు. అన్యాయంగా మా భూములను

రాక్కుంటున్నారని ఆవేదన చెందారు. .

## దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన బాబు మృతి



**దేవరకొండ:పెన్ పవర్::** దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన శిశువు మృతి చెందడం అందోళనకు దారి తీసింది. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం దేవరకొండ మండలం మర్రిచెట్టు తండా కు చెందిన మూడావత్ రాహుల్ భార్య నందిని మంగళవారం మధ్యాహ్నం పురిటినొప్పులతో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది.సాధరణ కాన్పు కోసం డాక్టర్లు వెయిట్ చేయించారు. రాత్రి 10 గంటల సమయంలో ఒక్కసారి నొప్పులు ఎక్కువ కావడంతో మొదట నార్మల్ కాన్పు చేసే ప్రయత్నంలో భాగంగా విఫలం కావడంతో ఆపరేషన్ చేశారు.బాబు ఉమ్మనీరు బాగా తాగాడని పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు తరలించాలని డాక్టర్లు సూచించారు.తల్లిబిడ్డలను తరలించే సమయంలో మార్గమధ్యంలో బాబు మృతి చెందాడు. బాబు మృతదేహంతో ఆసుపత్రి చేరుకున్న బంధువులు..వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే అప్పుడే పుట్టిన బాబు మృతి చెందాడని ఆరోపించి అందోళనకు దిగారు.పోలీసులు ఆసుపత్రి వారిని సముదాయించారు.

# తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే.

**మెట్ పల్లి పెన్ పవర్::** వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని,వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ అన్నారు.బుధవారం మెట్ పల్లి డివిజన్ కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డివిజన్ శాఖ కార్యాలయంను కళా నగర్ లో ఆర్డీవో,డి.ఎస్పీ లు ప్రారంభించారు.అనంతరం స్థానిక స్వర్ణకార సంఘ సమావేశ మందిరంలో సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డివిజన్ శాఖ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో వయో వృద్ధుల సంక్షేమ,రక్షణ చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు.అసోసియేషన్ ముద్రించిన 2025 క్యాలెండర్లను ఆర్డీవో,డి.ఎస్పీ లు ఆవిష్కరించారు. సీనియర్ సిటీజేన్స్ గుర్తింపు కార్డులను ఆర్డీవో,డి.ఎస్పీ,లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్,డి.ఎస్.పి.రాములు, సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్, లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ వయో వృద్ధుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఉందని ,వారిని నిరాదరిస్తున్న,వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు.వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్షతోపాటు జరిమానా విధించే వీలుందన్నారు. మెట్ పల్లి డి.ఎస్పీ రాములు మాట్లాడుతూ వయో వృద్ధులు సమాజ మార్గదర్శకులని,దేశ సంపద అని అన్నారు.పోలీసు శాఖ తరపున సీనియర్ సిటీజేన్స్ కు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు.సీనియర్ సిటీనేజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన ఏకయిక సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ తమదేనన్నారు. తమ అస్సోసియేషన్ ప్రతినిధులు జిల్లాలో వయోవృద్దుల సంరక్షణ చట్టం అమలులో ప్రభుత్వం కు సహకరిస్తూ తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు,కూతుర్లు,కోడళ్లకు కౌన్సెలింగ్ లు చేస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. .ఆదర్శ ప్రజా ఆర్డీవో గా మెట్ పల్లి ఆర్డీవో కొద్ది కాలానికే పేరు తెచ్చికున్నారని,వయోధికుల కేసుల పరిష్కారం లో నెంబర్ వన్ గా నిలిచారని కొనియాడారు. .శాంతిభద్రతల పరిరక్షణ లో డి.ఎస్పీ రాములు సేవలు ఆదర్శనీయమన్నారు. , ఇటీవల వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 లో సవరణలకు తమ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహ రావు అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృద్ధులకు మరింత భరోసా కల్పించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ మెట్ పల్లి డివిజన్ లో నిరాదరణకు గురయ్యే వయోధికులు తమ అసోసియేషన్ ను సంప్రదిస్తే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, జిల్లా సీనియర్ సిటీజేన్స్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వి.ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, ,ఎం.డి.యాకూబ్, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్,కోశాధికారి వెల్మల ప్రభాకర్ రావు,ఉపాధ్యక్షుడు ఎం.స్వామి, సీనియర్ సిటీజేన్స్ కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్,స్వర్ణకార సంఘం అధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి,వడ్రంగి సంఘం అధ్యక్షుడు పి.చంద్రయ్య, మెట్ పల్లి ఇబ్రహీంపట్నం,మల్లాపూర్ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వశక్తి మహిళా సంఘాల ద్వారా 1000 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి

**,పెద్దపల్లి పెన్ పవర్::** రాష్ట్రంలో స్వశక్తి మహిళా సంఘాలచే 1000 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు బుధవారం ప్రజా భవన్ నుంచి మంత్రులు సీతక్క, కొండ సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్ తో కలిసి మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పెద్దపెల్లి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని, రానున్న కొత్త విద్యుత్ పాలసీ నేపథ్యంలో ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటు లోకి తెస్తున్నామని, పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు




వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని వెల్లడించా రు. జిల్లాలలో ఆసక్తి గల మహిళా సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఒక మెగా వాట్ ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుందని ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని వివరించారు.దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని, కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని , అటవీ ప్రాంతాల్లో భూముల పై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో ఆ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని వెల్లడించారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు.